RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad


Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 16 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి గురువారం 19-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

## - ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి - ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సీఎం, డిప్యూటి సీఎం















**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

## భారత నౌకాదళం గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోంది

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు





**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** విశాఖ పట్నంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026లో భారత రాష్ట్రపతి మరియు సాయుధ దళాల సర్వసైన్యాధిపతి ద్రౌపది ముర్ము తో కలసి పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ×ఙీూ సుమేధా నౌకపై ప్రయాణిస్తూ రాష్ట్రపతితో పాటుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠిలతో కలసి భారత నౌకాదళం మరియు మిత్ర దేశాల నౌకాదళాలకు చెందిన 72 ఆధునిక యుద్ధ నౌకలు, సబ్‌మరైన్లను సమీక్షించారు. యునైటెడ్ త్రూ ఆడియన్స్ అనే థీమ్‌తో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026 భారత్ సముద్ర శక్తి పెరుగుదలను, ప్రపంచ దేశాలతో బలపడు తున్న భాగస్వామ్యాలను ప్రతిబిం బించింది. ఈ సందర్భంగా స్వదేశీ విమాన వాహక నౌక INS విక్రాంత్ పాల్గొనడం

తరువాయి 2లో..

## గూగుల్ నిపుణులు, విద్యార్థులతో కలిసి పనిచేయగలదు

### సుందర్ పిచాయ్



వార్త.. 2 లో

## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి18 (నేటి మనదేశమ్) :** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ మూలవర్యుల అను మతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, మట్టిలో నవధాన్యా

తరువాయి 2లో..

## టీటీడీ కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం



**- గొడవలు చేయడం కాదు..ఆధారాలతో రండి**

**- వైసిపి సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్**

**అమరావతి, ఫిబ్రవరి18 (నేటి మనదేశమ్) :** టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లా

తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ దృశ్యాలు









# 351 మంది అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం

### జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధ్యక్షతన తొలి విడత సమావేశం



**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు 351 మందికి తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం కమిటీ సమావేశం జరిగింది. కన్వీనర్ & డిఐపిఆర్ఒ తో పాటు కమిటీ సభ్యులైన మీడియా ప్రతినిధులు, అధికారులు, కె. చంద్రరావు, బి. కొండలరావు, వై. నాగేశ్వరరావు, వై. సన్యాశినాయుడు, బి.గోపీనాధ్ రావు, ఎం. వెంకటరావు పట్నాయక్, ఎ. వెంకట అప్పారావు, పి. నాగశ్రీనివాసరావు, ఎస్. ప్రసాద్ బాబు, బి. ఈశ్వరరావు, పి. గిరిబాబు, ఆర్టీసీ డిపిటిఒ వి.ప్రవీణ, డీఎండహెచ్వో ఎం.హైమావతి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.సుజాత పాల్గొన్నారు.జీవో.ఎం.ఎస్. నెం. 84, అందులో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతలు తదితర అంశాలపై చర్చించారు. ముందుగా కన్వీనర్ & డిఐపిఆర్ఒ ఎస్.వి. రమణ అజెండా అంశాలను కమిటీకి వివరించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, ఇతర అంశాలను తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు 402 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందాయని చెప్పారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన సమావేశంలో 389 ప్రతిపాదించగా 351కి కమిటీ ఆమోదం లభించింది. ప్రింట్ మీడియా నుంచి 236, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 115 దరఖాస్తులు అర్హత పొందాయి. వివిధ కారణాల వల్ల 38 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగులు, లాయర్లు,టీచర్లు గా పనిచేసే వారు ఉన్నట్లయితే వారి సమాచారం తెలిపితే వారి అక్రెడిటేషన్ నిలుపుదల చేస్తామన్నారు. పోలీసు కేసులు నమోదై ఉన్న జర్నలిస్టుల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమంపై కీలక సమాలోచన




**గోపాలపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మన దేశమ్) :**హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసరావు నేతృత్వంలో ట్రస్ట్ కార్యాలయంలో ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహణాధికారి జివెంకటరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు, చిన్న దేవాలయాల్లో సేవలు అందిస్తున్న బ్రాహ్మణుల జీవనాధార పరిస్థితులు, వారి వెనుకబడిన స్థితి, అలాగే దేవాలయాలకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రధాన చర్చించిన అంశాలు:

చిన్న దేవాలయాల్లో సేవలందించే బ్రాహ్మణుల ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం

వారికి స్థిరమైన జీవనాధారం కల్పించే విధానాలపై నిర్ణయాలు

దేవాలయాలకు చెందిన ఆస్తులను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు


ధార్మిక సేవలు అందిస్తున్న కుటుంబాల సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన

ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, బ్రాహ్మణుల సంక్షేమం మరియు దేవాలయ పరిరక్షణ ట్రస్ట్ యొక్క ముఖ్య ధ్యేయమని,...


త్వరలోనే ఈ చర్యలను అమలులోకి తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక విడుదల చేస్తామన్నారు.ఈ సమా వేశం హిందూ ధర్మపరిరక్షణ, ఆచారాల కొనసాగింపు మరియు దేవాలయాల అభివృద్ధి దిశగా కీలక అడుగుగా నిలిచింది.

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**తరచూ వారితో సమావేశం అవుతున్నారు**
**విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**
**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ




పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తం చేశారు.

## గూగుల్ నిపుణులు, విద్యార్థులతో కలిసి పనిచేయగలదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 :** దేశ రాజధాని ఢిల్లీలో ఎఐ శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకి తరలివచ్చిన ప్రపంచ టెక్ దిగ్గజాలు, దేశీయ పారిశ్రామిక నేతలతో బుధవారం ప్రధాని ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కృత్రిమ మేధస్సులో భారతదేశ నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింతగా పెంచడానికి దోహదపడింది అని మోడీ పేర్కొన్నారు. అలాగే గూగుల్ సిఇఓ సుందర్ పిచారుతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'ఢిల్లీలో ..జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా సుందర్ పిచాయ్ ను కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఎఐలో భారతదేశం చేస్తున్న పని గురించి నేను తనతో మాట్లాడాను. ఈ రంగంలో మన ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్‌తో మనం ఎలా పని చేయగలమో గురించి కూడా మాట్లాడుకోవడం జరిగింది' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## భారత నౌకాదళం గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోంది

గర్వకారణ మని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషిం చిన ఈ నౌక రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీకగా నిలిచిందనీ అన్నారు. అంతర్జాతీయ నావికాదళాల భాగస్వామ్యం ఇండో-పసిఫిక్ అంతటా సముద్ర భద్రత, సహకారం పట్ల సమిష్టి సంకల్పాన్ని తాజా కార్యక్రమం ప్రదర్శించిందనీ రామ్మోహన్ నాయుడు అన్నారు. భారత నౌకాదళం గ్లోబల్ స్థాయిలో ఎదుగుతొందని..అందుకు తాజా కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు.

# టీటీడీ కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

డారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు.

మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ**
**- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి18 :** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి.

ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు, తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు, బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించ నున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది.

ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు.

16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తరువాయి... :** మట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నం.eT-East-WAT-02-2026
తేది: 13.02.2026

**పని పేరు :**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ / శ్రీకాకుళం రోడ్డు అధికార పరిధిలో క్రాస్ డ్రైన్స్, అప్రోచ్ డ్రైన్స్, లీకేజీలను అరి కట్టడం ద్వారా లిమిటెడ్ హైట్ సబ్‌వే 427కు డ్రైనేజ్ మెరుగుదల.

**సుమారు పని వ్యయం :**
రూ. 1,04,69,102.89, బయానా (రూ.): 2,02,400.00, పని పూర్తిచేయు కాలం : 06 (ఆరు) నెలలు

**టెండరు ముగింపు తేది & సమయం**
09.03.2026న 1500 గం.

సంస్థ లెటర్‌హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ మరియు సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/ కొరియర్/ ఫ్యాక్స్ ద్వారా పంపబడే లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు ఎటువంటి పరిశీలన చేయకుండానే వెంటనే తిరస్కరించబడును. పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు సహా పూర్తి సమాచారం www.ireps.gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/ మార్పులను గమనించడానికి టెండరు ముగింపు తేదీకి 150 (పదిహేను) రోజుల ముందుగా వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg) / వాల్తేరు
PR-1136/Q/25-26

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజ కీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్దతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

## రేపు విద్యుత్ సరఫరా లో నిలుపుదల

**భీమునిపట్నం ఫిబ్రవరి 18 నేటి మనదేశమ్ :**
న్యూస్.భీమిలి మండలం 11కేవీ దాకమర్రి రూరల్ ఫీడర్ లైన్ మీద మరమ్మతులు ,మరియు 24గంటలు విద్యుత్ సరఫరా నిమిత్తం జంప్రింగ్ వర్క్,చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బి. సింహాచలం నాయుడు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3 బుదవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ సరఫరా నిలుపుదల చేయు ప్రాంతాలు టి.నగరపాలెం, కనకాలపేట, మజ్జివలస, లక్ష్మీపురం, సింగనబంద, విజయ రామపురం, కృష్ణంరాజుపేట, మద్దిపేట మరియు నారాయణ రాజుపేట గల ప్రాంతాలలో విద్యుత్ వినియోగదారులు సహక రించవలసినదిగా కోరారు.

## ట్రాఫిక్ పోలీసులకు 30 ట్రాఫిక్ బారికేడ్లు (స్టాపర్లు) అందజేత





**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** :విశాఖపట్నం నగరంలో ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) మరియు మిలాన్–2026 ట్రాఫిక్ నిబంధనలకు సహకరిస్తూ నగర ట్రాఫిక్ పోలీసులకు 30 ట్రాఫిక్ బారికేడ్లు (స్టాపర్లు) అందజేశారు. ఈ సంద ర్భంగా 3 టౌన్ ట్రాఫిక్ సీఐ అమ్మినాయుడు మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బందిని అభినందిస్తూ, ఇటువంటి...

సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం మెడికవర్ హాస్పిటల్స్ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహ కారం అందిస్తామని తెలిపారు.

## బొద్దాం గ్రామంలో దొంగతనం కేసు త్వరితగతిన చేధన పోలీసులకు ఘన సన్మానం



**వేపాడ, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) ::** మండలంలోని బొద్దాం గ్రామంలో ఇటీవల జరిగిన బంగారం దొంగతన కేసును పోలీసులు అత్యంత వేగంగా విచారించి చేధించడంతో గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. జనపరెడ్డి వెంకటరమణ గారి ఇంట్లో జరిగిన ఈ దొంగతనం సంఘటనతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైన విషయం తెలిసిందే. కేసు నమోదు అయ్యిన వెంటనే పోలీసులు చురుకుదనంతో దర్యాప్తు చేపట్టి, అత్యల్ప సమయంలో నిందితులను గుర్తించి అతీతంగా ప్రతి వార్డులో ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తే అది 100 మంది పోలీసులతో సమానం" అని తెలిపారు. గ్రామ భద్రత కోసం ప్రజలు -- పోలీసులు కలిసి పనిచేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ సంతోష్, సురేష్ శంకర్ లను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. సీఐ అప్పలనాయుడు మాట్లాడుతూ, విలు వైన వస్తువులను ఇంటిలో భద్రపరచడం కంటే బ్యాంక్ లాకర్‌లలో ఉంచుకోవడం మంచిదని సూచించారు. జిల్లా ఎస్పీ దామోదర్ రావు,



కేసును విజయవంతంగా ఛేదించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి శృంగవరపుకోట రూరల్ సీఐ ఎల్. అప్పలనాయుడు, వల్లంపూడి ఎస్సై సుదర్శన్ లకు ఘన సన్మానం నిర్వ హించారు. కేసు విచారణలో కీలకపాత్ర పోషించిన ఈ అధికారులు గ్రామ భద్రత కోసం చేస్తున్న సేవలను గ్రామస్తులు ప్రశంసిం చారు. శృంగవరపుకోట రూరల్ పరిధిలో ఉన్న వల్లంపూడి పోలీస్ విభాగం సేవలను గుర్తుచేసే విధంగా సన్మాన కార్యక్రమం జరిగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "రాజకీయాలకు డీఎస్పీ గోవిందరావు పర్యవేక్షణలో ఈ కేసును త్వరితగతిన చేధించగలిగామని తెలిపారు. గ్రామ భద్రత, అభివృద్ధి కోసం ఇలాంటి పోలీసు -ప్రజల సహకారం మరింత బలోపేతం కావాలని గ్రామ పెద్దలు ఆకాం క్షించారు.

ఎంపీటీసీ పిళ్ళా లక్ష్మి, గ్రామ సర్పంచ్ యర్ర రామసత్యవతి, యర్ర సన్యాసి రావు, దుల్ల మహేష్, వైస్ సర్పంచ్ వెంకట రమణ, నారం శెట్టి వెంకటరమణ, బలిరెడ్డి వెంకటరమణ, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో బస్ షెల్టర్ కు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి బడుగు రమేష్



**కొయ్యూరు, ఫిబ్రవరి 18 నేటి మనదేశమ్:**
ఎట్టకేలకు మండల కేంద్ర రాజేంద్ర పాలెంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. అరకు ఎంపీ తనూజా రాణి రూ. 5 లక్షల నిధులు బస్సు షెల్టర్ నిర్మాణానికి విడుదల చేయడంతో బుధవారం ఎంపీపీ బడుగు రమేష్ బాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ బస్ షెల్టర్ నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. ఈ స్థలంలో ముందుగా ఉన్నటు వంటి శిథిలావస్థలో ఉన్న బస్సు షెల్టర్ ను తొలగింప చేశారు. బస్ షెల్టర్ నిర్మాణంతో ప్రయా ణికులకు ఎండ వానల నుండి రక్షణ కలుగుతుందని నేతలు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ...

మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, స్థానిక నేతలు ఎస్ కే బి ఖాన్, దిబ్బా కుమారి, వంతల నారాయణ, కొప్పుశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బకులూరు రంగురాళ్ల క్వారీపై అధికారుల సమావేశం..! ...

**- హాజరైన ఆర్డీవో లోకేశ్వరరావు, తహసిల్దార్ మురళిబాబు, కొయ్యూరు సీఐ, ఎస్ఐ**



**కొయ్యూరు, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :**
మండలంలోని బకులూరు పంచాయతీ, బకులూరు గ్రామంలోని రంగురాళ్ల క్వారీ తవ్వకాలకై ప్రభుత్వ అనుమతులపై బుధవారం గ్రామస్తులతో పాడేరు ఆర్డీవో లోకేశ్వరరావు, తహసిల్దార్ మురళి బాబు, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. గ్రామానికి దగ్గర లో,ఒక కొండపై రంగురాళ్ల తవ్వకానికై ప్రభుత్వం ఒక గిరిజనుడి పేరిట అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే గ్రామంలో రంగు రాళ్ల తవ్వకం కుదరదంటూ, పర్యావరణం పాడవుతుందంటూ గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడం, ఆ గ్రామస్తులకు వివిధ గిరిజన సంఘాలు మద్దతు తెలపడం తెలిసిన విషయమే. ఈ విషయమై బుధవారం గ్రామస్తులతో అధికారులు చర్చించి, సానుకూల వాతావరణానికి చర్చలు జరిపారు. అయితే ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ గ్రామంలో రంగురాళ్ల క్వారీ తవ్వకాలను అనుమతించేది లేదని సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, తదితర గ్రామస్తులు భీష్మించు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పరిసర గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## దివిస్ భద్రతా విభాగం లో మాక్ డ్రిల్



**భీమునిపట్నం ఫిబ్రవరి 18 నేటి మన దేశమ్:** ఫార్మా కంపెనీలలో జరిగే ప్రమాదాల దృష్ట్యా విశాఖపట్నం డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, . వి.సురేష్ , చిప్పాడ పరి శ్రమలో దివిస్ భద్రతా విభాగం నిర్వహించిన మాకుడ్రిల్, సేఫ్టీ కమిటీ మీటింగ్, ఇన్ స్పెక్షన్ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు.. భద్రతా విభాగం వారు నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం టాక్సిక్ గ్యాస్ లీక్, ఎక్స్ప్లోసివ్ సాల్వెంట్ లీక్, ట్యాంక్ ఫామ్ ఫైర్ మరియు ఎక్స్ప్లోసన్ లాంటి పెద్ద ప్రమాదాల మీద మాకు డ్రిల్ నిర్వహించిన విధానం చాలా ఉన్నతనమైనది గాను, ప్రతి ఎమర్జన్సీ టీమ్ మెంబర్ చాలా కాన్ఫిడెంట్ గా చెయ్యటమే కాకుండా సరియైన సమయంలో సరయైన సామాగ్రి మరియు అధునాతనమైన రక్షణ సామాగ్రి, ఉపయెగిస్తూ పాల్గొన్న విధానం ఎంతో ప్రశంసనీయమైనదని, మరియు ఎమర్జన్సీ పరకరాలు సమయానికి అన్నీ పని చేయడం ముఖ్యం గా ప్రతి ఉద్యోగి ఎంతో నిబద్ధతతో ఉత్తేజం కలిగి ఉన్నారని అన్నారు. రసాయన పరిశ్రమ లో పెద్ద ప్రమాదాలు అనుకున్న అన్నిటి మీద ఒకేసారి మాక్ డ్రిల్ చేయటమే కాక అత్యద్భుతంగా చేయటం అంటే సామానమైన విషయం కాదన్నారు. తదుపరి పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి.రమణ ఎమర్జన్సీ టీం మెంబర్స్ అందరికి టీమ్ మెంబర్స్, లీడర్స్ ని అందరిని ప్రశంసించారు. భవిష్యత్తు లో ఎప్పుడైనా ఇలాంటి నిబద్దత తో నే పనిచేయాలని కోరారు. భద్రతా కమిటీ చైర్మన్, సెక్రటరీ ఎల్ వి రమణ, ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేఫ్టీ కమిటీ మీటింగ్ లో పాల్గొని వారు స్పందిస్తున్న విధానాన్ని, ఉద్యోగుల యెక్క నిబద్ధత ను కొనియాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు దివిస్ సిబ్బంది స్పందించిన తీరు, ప్రధమ చికిత్స చేసిన విధానం, ఎమర్జెన్సీ ఐటమ్ వాటి పనితీరుపై భద్రతా సిబ్బందిని అభినందించారు. అనంతరం భద్రత విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమర్జన్సీ టీం మెంబర్స్ మరియు సిబ్బంది తో ఎలాంటి ఎమర్జన్సీ అయినా సరైనసమయంలో స్పందించి, ఆ ప్రదేశాన్ని దాటకుండానే కంట్రోల్చెయ్యగలమని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఏ జి యమ్ ఐ ఎల్ ప్రసాద్, పర్సనల్ ఏజీయం పి శ్రీనివాసరావు, కేశవ రావు, గోపీకృష్ణ, తదితర భద్రతా సిబ్బంది, పాల్గొన్నారు

## అంతర్జాతీయ యుద్ధ నౌకల వేడుకలు తిలకించిన బి.వి.రామ్




విశాఖపట్నం: అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్–2026) మిలన్ వేడుకల్లో భాగంగా తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సిటీ పరేడ్ లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కుటుంబ సభ్యులతో బుధవారం సాయంత్రం రామకృష్ణ బీచ్ లో తిలకించారు.

## మారుమూల మఠం భీమవరంలో వైద్య శిబిరం



**కొయ్యూరు, ఫిబ్రవరి 18 నేటి మనదేశమ్:** మండలంలోని అతి మారుమూల, యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మఠం భీమవరంలో బుధవారం పీహెచ్సీ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, హెచ్.వి. విజయలక్ష్మి, ఎంపిహెచ్ఇఓ గంగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ జె. ఆనంద్, తదితర వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు మందులు అందజేశారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహణ పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# గుడ్డు ఒక్కటే.. ఉపయోగాలెన్నో



కొంత మంది తమను తమూ ఎగ్ టేరియన్స్ గా చెప్పకుంటుంటారు. అందుకు కారణం వారు మాంసాహారం తీసుకోకపోయినా గుడ్డులో అధిక పోషకాలు ఉన్నందు వల్ల, గుడ్డును తినడానికి ఎక్కువగా ఇష్టపడటం వల్ల ఎగేటేరియన్లుగా ఫిక్స్ అయిపోతారు. అంతే కాకుండా గుడ్డును మాసాంహారం అంటారు. కానీ చాలా మంది శాకాహారంగా నే భావిస్తున్నారు కాబట్టే శాకాహారులు కూడా గుడ్డును తినడం మొదలు పెట్టేసారు. గుడ్డులో చెప్పుకోలేనన్ని ఆరోగ్యప్రయోజనాలు మొండుగా ఉన్నాయి. గుడ్డు మంచి పౌష్టికాహారం. చిన్నపిల్లలు మొదలుకొని, ముసలివారి వరకు డాక్టర్లు గుడ్డు తినమని చెబుతారు. కోడిగుడ్డు ఎదిగే పిల్లలకు చాలినన్ని ప్రొటీన్లను అందజేస్తుంది. పోష కాహారలేమితో బాధపడేవారిని రోజుకో గుడ్డు తినాల్సిందిగా వైద్యులు సలహాలిస్తుంటారు. గుడ్డులో పలురకాల లవణాలు, అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలుచేసేవే. ప్రతి రోజూ గుడ్డు తినడం వల్ల గుండెజబ్బు వస్తుందని వేడిచేస్తుందనే భావన చాలా మందిలో ఉంటుంది. కానీ ఈ అభిప్రాయంలో వాస్తవం లేదు. వారంలో వారం రోజులు గుడ్డు తిన్నా కూడా దాని కారణంగా ఎటువంటి గుండెజబ్బులూ రావడానికి ఆస్కారం లేదని వైద్య నిపునులు అంటున్నారు. నిజానికి కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు తలెత్తుతాయి కానీ, కాలేయం కొలెస్ట్రాల్ ని ఉత్పత్తి చేయాలంటే ఆహారంలో హానికారక శాచురేటెడ్, ట్రాన్స్ ప్యాట్లు ఉన్నప్పుడే అది సాద్యం అవుతుంది. నిజానికి గుడ్డు అనేక పోషకాల మిళితం. ఇందులో శరీరానికి అవసరమయ్యే అన్నీ కీలకమై విటమిన్లు, ఖనిజాలు, మేలు చేసే అన్ శాచురేటెడ్ కొవ్వులు, మాంసకృత్తులు లభిస్తాయి. బరువును కూడా తగ్గిస్తుంది. అలాఅని ఒక రోజుకు నాలుగు గుడ్లును తినడం మంచిది కాదు. గుడ్లను సరైన పద్ధతిలో ఉడికించి ఒక రోజుకు ఒకటి రెండు గుడ్లును తినవచ్చు. కాబట్టి గుడ్డువల్ల కొన్ని నిజాలతో పాటు..మరికొన్ని హెల్త్ బెనిఫిట్స్ గురించి తెలుసుకుందాం...

***కోడి గుడ్డుతో ఉపయోగాలు...***

**1. గుడ్డు పౌష్టికాహారం:** శరీరానికి కావల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. ముఖ్యంగా 9 డిఫరెంట్ టైప్స్ అమినో ఆసిడ్స్ ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

**2.బరువు తగ్గడానికి:** బరువు తగ్గేందుకు గుడ్డు పనికొస్తుంది. అందులో ఉన్న నాణ్యమైన ప్రొటీన్ల వల్ల గుడ్డు తీసుకోగానే కడుపు నిండినట్టుగా అవుతుంది. ఎక్కువ ఆహారం తీసుకోనివ్వదు... అందువల్ల పరిమిత ఆహారం తీసుకొని బరువును నియంత్రించుకోగలుగుతారు. గుడ్డు తక్కువ క్యాలరీలు శక్తిని ఇస్తుంది సాధారణ సైజు గుడ్డు 80 క్యాలరీలు శక్తిని అందిస్తుంది కాబట్టి డైటింగ్‌లో ఉన్నవారు కూడా గుడ్డును తీసుకోవచ్చు.

**3.కంటి ఆరోగ్యానికి:** కోడి గుడ్డు తింటే దృష్టికి ఎంతో మేలు కలుగుతుంది. రోజు గుడ్డు తినేవారికి ఐ సైట్ మరియు శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డులో విటమిన్-ఎ ప్రధానమైన జీవపోషకం. ఇది గుడ్డులోని పచ్చసొనలోనే అధికం. కంటి దోషాలు లేకుండా ఉండాలంటే జింక్, సెలీనియం, విటమిన్-ఇ ఇందులో అధికంగా ఉన్నాయి.

**4. పిల్లల పెరుగుదలకు:** పిల్లల పెరు గుదలకు మంచిది. పిల్ల మెడడుకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డుసొనలో 300 మైక్రోగ్రాములు కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడులో సమాచార రవాణాన్ని మెరుగుపరుస్తుంది, మెదడు నుండి సంకేతాలు వేగంగా చేరవేయడంలో కూడా కోలిన్ ప్రాత్ర వహిస్తుసంది.

**5.మహిళల ఆరోగ్యానికి:** గుడ్డులో ఉన్న ఐరన్ శరీరం చాలా సులభంగా గ్రహిస్తుంది. అలా గ్రహించే రూపంలో ఐరన్ ఉన్నందున గుడ్డు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడే శక్తి గుడ్డుకి ఉందని కొన్ని పరిశోధనల్లో తేలింది. ఇందులో క్యాల్షియం కంటే విటమిన్ డి ఎక్కువ.

**6.గుండె ఆరోగ్యానికి:** గుండె కండరం నిరంతరంగా పనిచేయడానికి ప్రోటీన్ అవసరం. అది గుడ్డులోని తెల్లసొనలో అపారంగా ఉంటుంది. గుండె కండరాలు పనిచేయడానికి పచ్చసొనలో ఎక్కువగా కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి 12 ఖనిజాలు, 12 రకాల విటమిన్లు ఉంటాయి.

**7.ఒత్తిడి:** ఒత్తిడిని తగ్గించే శక్తి గుడ్డులో ఉంది. తెల్లసొనలో హిస్టొడిన్, పచ్చసొనలో జింక్, కోలిన్, అయోడిన్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. వీటితో కొత్త మేధస్సు కణాలు ఎప్పటికప్పుడు ఉత్పత్తి అవుతుంటాయి. ఫలితంగా ఒత్తిడి నుండి కాపాడటమే కాక జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు.

**8. మధుమేహం:** జీవనశైలిలో వ్యాధుల్లో మధుమేహం ఒకటి. గుడ్డులోని తెల్లసోనలో ఉండే ప్రోటీను ప్యాక్రియాస్ గ్రంథిని నిర్మించి, జింక్, క్రోమియం ద్వారా ఇన్సులిన్‌కు జీవక్రియ కలుగజేస్తుంది. ఇన్సులిన్ అడ్డంకిని తొలగించడానికి ఉపయోగపడే విటమిన్-ఇ, దాన్ని మెరుగుపరచడానికి కావాల్సిన మేగ్నీషియం, బయోటిన్, నియోసిన్ అనే విటమిన్లు గుడ్డులోని పచ్చసోనలో అపారం. ఐతే టైప్ 2 డయాబిటీస్ ఉన్నవారు గుడ్డును వాడరాదు. రిస్క్‌ను ఎక్కువ చేస్తుందని రిపోర్టులున్నాయి.

**9.బోలు ఎముకల వ్యాధి:** శరీరంలోని అస్థిపంజరం నిర్మాణానికి ముఖ్యమైన పోషకాలు గుడ్డులోని పచ్చసోనలో అధికంగా ఉంటాయి. ఎముకలకు కాల్షియం ముఖ్యం. దీన్ని గ్రహించడానికి విటమిన్-డి, ఎముకల్లో జరిగే జీవ రసాయనిక ప్రతి క్రియలన్నింటిలో మెగ్నీషియం చాలా అవసరం. విటమిన్-కె, ఫోలిక్ యాసిడ్, బి6, బి12 గుడ్డులో అధికంగా ఉంటాయి.

**10. కేన్సర్ నివారణి:** గుడ్డులోని పచ్చసోనలో అనేక యాంటి యాక్సిడెంట్లు ఉన్నాయి. విటమిన్-ఎ, కెరోటిన్ ద్వారా లూమీప్లేమిన్, లూమీక్రోమిన్ అనే యాంటి యాక్సిడెంట్లు ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను నివారించొచ్చు. లూటిన్, జియాక్సాంథిన్ ద్వారా చర్మ క్యాన్సర్‌ను నిరోధించొచ్చు. గుడ్డు పచ్చ సోనలోని విటమిన్-ఇ క్యాన్సర్ కణాలను క్షీణించేలా చేస్తుంది.

## గుండె కవాటాల్లో సమస్యలకు చెక్

గుండె నిర్మాణంలో అనేక సున్నిత నాళాలుంటాయి. వీటిలో రక్తాన్ని సక్రమ దశలో సరఫరా చేయడా నికి వాల్వ్‌ల పాత్ర ముఖ్యమైంది. ఈ కవాటాలలో ఏర్ప డిన కొన్ని అవాంతరాల వల్ల గుండె పనితీరు దెబ్బ తింటుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన చికిత్సా విధానాల ద్వారా, ఈ సమస్యలను తగ్గించవచ్చని చెబు తున్నారు వైద్యులు. గుండెలో నాలుగు కవాటాలుంటాయి. అవి ట్రైకస్పిడ్, పల్మనరీ, మైట్రల్, అయోర్టిక్. ఆ నాలుగు వాల్వ్‌ల్లోనూ ప్రధానంగా రెండు రకాల సమస్యలు రావచ్చు. వాల్వ్ సన్నబడటం, లీక్ కావడం.

**కారణాలు:**

కవాటాల్లో సమస్యలు రావడానికి పలు కారణాలున్నాయి. వీటిలో వాల్వ్‌లో కొన్ని ఇన్ఫెక్షన్స్, రుమాటిక్ హార్ట్ డిసీజెస్‌ను ప్రధానంగా చెప్పు కోవచ్చు. మరికొందరిలో ఇవి పుట్టుకతోనే రావచ్చు.

**లక్షణాలు:**

గుండెలో సమస్యల వల్ల ఆయాసం, పొడి దగ్గు, పడుకుంటే ఆయాసం వల్ల నిద్రనుంచి లేవాల్సి రావడం, గుండె దడ, బలహీనంగా అయిపోవడం, ఒక్కో సారి గుండెనొప్పి కూడా రావచ్చు. ఈ సాధారణ లక్ష ణాలతో పాటు కొందరిలో సమస్య వచ్చిన వాల్వ్‌ను బట్టి నిర్దిష్టంగానూ కొన్ని లక్షణాలు కనిపించవచ్చు. ట్రైకస్పిడ్ వాల్వ్ లీక్ కావడం వల్ల కాళ్లలో వాపు కనిపిస్తుంది. మెట్ర ల్ వాల్వ్ సన్నవైతే రక్తపు వాంతులు కావచ్చు. అయోర్టిక్ వాల్వ్ కుంచించుకుపోతే స్పృహ తప్పవచ్చు.

**పరీక్షలు:**

గుండె పరీక్షల్లో ట్రాన్స్ ఈపోఫీజియల్ కార్డి యోగ్రామ్ ఒక వరంగా చెప్పవచ్చు. ఇప్పుడు ట్రాన్స్ ఈసోఫీజియల్ ఎకో కార్డియోగ్రామ్ అనే పరీక్ష వల్ల గుం డెను మరింత స్పష్టంగా చూడటానికి అవకాశం ఉంది కాబట్టి నిర్దిష్టంగా సమస్య ఒక్కచోటే ఉంటే మొత్తం వాల్వ్‌ను మార్చవచ్చు.

**చికిత్స ఇలా :**

వాల్వ్ సమస్యలను కొంతవరకు మందులతో చికిత్స చేయవచ్చు. మందులతో చికిత్స సాధ్యం కాకపోతే రోగి పరిస్థితిని బట్టి సర్జరీ అవసరం అవుతుంది. మైట్రల్ వాల్వ్ సన్నగా మారిన రోగుల్లో బెలూన్ వాల్విలో ప్లాస్టీ అనే చికిత్స ద్వారా సన్నబడ్డ వాల్వ్ ను తిరిగి తెరవవచ్చు. అయితే మిగతా వాల్వు సన్నగా మారినా, లీక్ అవుతున్న సందర్భాల్లో ఈ వాల్విలోప్లాసీ ప్రక్రియ సాధ్యంకాదు. అలాంటప్పుడు వాల్వ్ రీప్లేస్ మెంట్ అన్నదే పరిష్కారం. వాల్వ్‌ను రీ-ప్లేస్ చేసే క్రమం లో రెండు రకాల వాల్వ్‌లను ఉపయోగించవచ్చు. వాటిలో 1. మెటల్ వాల్వ్ 2. టిష్యూ వాల్వ్ - మెకానికల్ వాల్వ్ (మెటల్‌వాల్వ్)ను ఉపయోగించి నప్పుడు ఒక ఇబ్బంది ఉంది. ఈ చికిత్స చేయించుకున్న రోగులు జీవితాంతం రక్తాన్ని పలుచబరిచే మందు ఎసి ట్రోమ్ వాడాల్సి ఉంటుంది. ఇక టిష్యూ వాల్వు అన్నవి ఇతర జంతువుల కండరాలతో చేసినవి. ఈ టిష్యూ వాల్వ్‌ను వాడిన వాళ్లలో రక్తాన్ని పలుచబర్చే మందు ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు.

**వాల్వ్‌కు ప్రత్యేక చికిత్స విధానాలు:**

ప్రస్తుతం వాల్వ్ లకు వచ్చే సమస్యలకు సర్జరీ కంటే వాల్వ్‌ను రిపేర్ చేయ డానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. వాల్వ్‌ను రీప్లేస్ చేయడం కంటే ఉన్న వాల్వ్ మెరుగైనది కావడం వల్ల ఇప్పుడు వైద్య నిపుణులు రిపేర్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. పైగా ఉన్న వాల్వ్‌ను రిపేర్ చేసిన సందర్భాల్లో జీవితాంతం వాడాల్సిన ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. కాబట్టే ఇప్పుడు ఉన్న వాల్వ్‌ను ప్రత్యేకంగా మైట్రల్, ట్రైకస్పిడ్ వాల్వు అయితే రిపేర్ చేయడానికి ప్రాధా న్యం ఇస్తున్నారు.

# నవ్వే ఆరోగ్యానికి ఎంతో మేలు





ఆయుష్షును పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...! నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు.

జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షును క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్ధంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్)తో ఆలోచిం చడం అలవాటు చేసుకోవాలి.

మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హావర్డ్ ఎస్. ఫ్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు.

660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు ఫ్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు. కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతోబాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

మనిషి వయసు పెరిగేకొద్ది తాము తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేయాలని, శారీరక సంబంధాలను క్రమపద్ధతిలో పాటిస్తూ, ఆర్థిక స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని, శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మానసిక పరిపక్వతను పెంచుకోవాలని వైద్యులు డాక్టర్. బీకీ లేవీ సూచిస్తున్నారు. తమ ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా ముదిమి వయసును నియంత్రించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలనుకూడా పాటించాలని లేవీ తెలిపారు. ముదిమి వయసు ప్రారంభమైందని తెలియడంతోనే సానుకూల ధోరణిని అవలంబిస్తే సమస్యే ఉత్పన్నం కాదని ఆయన సూచిస్తున్నారు. ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా తమ వ్యక్తిగత జీవితంలో మార్పులు తీసుకురావాల్సివుంటుంది. వ్యక్తిత్వమనేది స్థిరమైన జీవితం.

# ఇబ్బందిపెట్టే గురక



మన పక్కన పడుకున్న వాళ్లు ఎవరైనా గురక పెడుతుంటే మనకు నిద్ర పట్టదు. గురకలు కూడా రకరకాలుగా పెడుతుంటారు. కొన్ని గురకలు భయాన్ని పుట్టిస్తాయి. పాశ్చాత్య దేశాల్లో మొగుడి గురక తట్టుకోలేక విడాకులకై కోర్టులకు పరుగెత్తిన వాళ్లూ ఉన్నారు. గురక పెట్టేవాళ్ళు రాత్రి సరిగ్గా నిద్రపోక పగలు కునికి పాట్లు పడుతూ వాహనాలు నడిపేటప్పుడు యాక్సిడెంట్లు చేస్తారని పలు అధ్యయనాల్లో తేలింది.

**గురక అంటే ఏమిటి?**

శ్వాస లోపలికి తీసుకునేప్పుడు ముక్కు నుంచి స్వరపేటిక వరకు ఎక్కడైనా నాళాలు సన్నబడ్డా, శ్వాసద్వారాలు మూసుకుపోయినా, గాలి లోపలికి బలవంతాన తీసుకుంటున్న ప్పుడు వచ్చే శబ్దమే గురక. నాళాలు సన్నగా ఉండడంతో బలవంతాన గాలి తీసుకోవాల్సి వస్తుంది కాబట్టి గురకలో గాలి ఎక్కువ తీసుకుంటున్నారేమో అనిపిస్తుంది చూసేవారికి. గొంతులో ఉండే కండరాల బిగువు తగ్గినప్పుడు అంగిట్లో చివరి భాగాన ఉండే కండరం సాఫ్ట్ పాలట్‌తో బాటు చుట్టుపక్కల ఉన్న ఫారింక్స్ కండ రాలు, కొండ నాలుక బలంగా లోప లికి పీల్చే గాలి వల్ల కంపిస్తాయి. ఈ కంపనం వల్ల వచ్చే శబ్దమే గురక.

నిద్రలో బలవంతాన తీసుకున్న గాలిని తిరిగి సన్నని శ్వాసనాళాల ద్వారా బయటకు నెట్టడం కష్టమైనిశ్వాస నోటి ద్వారా కూడా జరుగుతుంటుంది. అప్పుడు పెదాలు కంపించి కొన్ని రకాల శబ్దాలు వస్తుం టాయి. ముక్కు దూలం వంకరగా ఉన్నా, అడినాయిడ్స్, టాన్సిల్స్ ఉన్నా శ్వాసమార్గం సన్నబడుతుంది. ఊపిరి తేలిగ్గా లోపలికి వెళ్ళదు. గురక వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. మెలకువగా ఉన్నప్పటికన్నా నిద్ర పోయేటప్పుడు శ్వాస సరిగా ఉండేట్లు శస్త్రచికిత్స చేయించుకోవాలి. అడినాయిడ్స్, టాన్సిల్స్ గాని ఉంటే తీయించాలి. థైరాయిడ్ వ్యాధి ఉన్న వాళ్ళు థైరా యిడ్ హార్మోన్లు తీసుకోవాలి. ఊబ కాయంతో బాధపడేవారు బరువు తగ్గించుకోవాలి. నిద్ర, నిద్రకు సంబంధించిన రుగ్మతపై అవగాహన పెరుగుతున్న తరుణంలో శ్వాససం బంధిత వ్యాధులు- గురక ఈ రుగ్మతలలో భాగమేనని గుర్తించారు. నిద్రలో 10 సెకన్ల పాటు శ్వాస ఆగిపోవడాన్ని అప్నియా అని, 50 శాతం కంటే తక్కువ గాలి పీల్చడాన్ని హైపోప్నియా అని అంటారు. వీటికి తోడు రక్తంలో ఆక్సిజన్ పరిమాణం కూడా బాగా తగ్గుతుంది. అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఒఎస్ఎ) శ్వాస ప్రక్రియ జరుగుతున్నా ముక్కు- గొంతుకలో అడ్డంకుల వల్ల శ్వాస ఆగిపోతుంది. ఆ తరువాత గురక రావడం ఒక సైకిల్‌గా వస్తుంది.

## వేసవిలో జాగ్రత్తలు

వేసవిలో చర్మాన్ని కాపాడుకోవడం కోసం అన్ని వేళలా తగిన క్రీములు, ఫేస్ ప్యాక్ లు వేసుకోవడం వంటివి చేయాలి. తరచూ ముఖాన్ని చల్లని నీటితో కడిగి శుభ్రం చేసుకో వాలి. అలాగే ముఖంపై ఉండే మృతకణాలను తొలగించుకునేందుకు ప్రయత్నించాలి.

ఉదయాన్నే లేచి మీ ముఖాన్ని కొబ్బరి నీళ్లతో కడుకొంటే ముఖం ఫ్రెష్ గా కాంతివంతంగా తయారవుతుంది. చర్మం సంరక్షణలో అలోవెరా గుణాలు కలిగిన సన్ స్క్రీన్ ను రాసుకోండి. చర్మానికి కావలసిన తేమ అందుతుంది. తాజా పండ్లు, పండ్లరసాలు, చల్లని మజ్జిగను తాగాలి. పండ్ల రసాలను తాగడమే కాకుండా వీలైతే పండ్ల గుజ్జుతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. తద్వారా పండ్ల గుణాలు మీ చర్మానికి చేరతాయి. ముఖంతో పాటు, చేతులు, కాళ్లు, కేశాలు మిగతా శరీర భాగాలను ఎండ నుంచి కాపాడుకోవాలి. ఇందుకోసం విటమిన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. శరీరాన్ని పటిష్టంగా ఉంచుకునేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ బ్యాలెన్డ్డు ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి.

## వైద్యులు అందుబాటులో ఉండాలి: డీసీహెచ్ఎస్



**నరసన్నపేట, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : వైద్యులు ఆసుపత్రిలో ప్రజలకు అందు బాటులో ఉండాలని డీసీహెచ్ఎస్ కేఎన్ విజయ లక్ష్మి కోరారు. మంగళవారం నర సన్నపేట ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. విధుల్లో చేరిన రెండోరోజు నరసన్నపేట ఆసుపత్రిలో వైద్యులు హాజరు, చైల్డ్‌వార్డును పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే సమయానికి కొందరు వైద్యులు, సిబ్బంది బయటకు వెళ్లగా డీసీహెచ్ఎస్ తనిఖీ చేస్తున్నారని సమాచారం మేరకు ఉరుకులు..పరుగులతో చేరారు. అనంత॑రం వైద్యులతో ఆమె సమావేశం నిర్వ హించారు. నిబంధనలు మేరకు ఆసుపత్రిలోనే వైద్యులు, సిబ్బంది ఉండాలని, హాజరు వేసి సొంత క్లినిక్‌లకు వెళ్లరాదని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌బాబు, వైద్యులు రమేష్, రెడ్డి భార్గవ్, మెండ సుధారాణి, చల్లా కృషి పాల్గొన్నారు.

## ఆర్టీసీకి తిరునాళ్ల ఆదాయం రూ.కోటిన్నర



**పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 18 (నేటి మన దేశమ్)** : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీకి రూ.1.50 కోట్ల ఆదాయం లభించి నట్లు ఆ సంస్థ పల్నాడు జిల్లా ప్రజారవాణా అధికారి టి.అజితకుమారి మంగళవారం తెలిపారు. మహా శివరాత్రికి జిల్లా వ్యాప్తంగా 460 బస్సులను నడపటం ద్వారా 4.47 లక్షల మంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చామని చెప్పారు. గతేడాది 4 లక్షల మంది ప్రయాణికులను చేరవేయటం ద్వారా రూ.1.22 కోట్ల ఆదాయం లభించగా ఈ ఏడాది పెరిగిందన్నారు. నరసరావుపేట డిపో ద్వారా 3 లక్షల మంది ప్రయాణీకులను కొండకు చేరవేయటం ద్వారా రూ.90 లక్షల ఆదాయం రాగా గతేడాది 2.89 లక్షల మంది ప్రయాణికులను చేరవేసి రూ.71 లక్షల ఆదాయం ఆర్జించినట్లు చెప్పారు. చిలక లూరిపేట డిపో ద్వారా 65 వేల మంది ప్రయాణికులను చేరవేయగా రూ.12.50 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.

## మదనపల్లి ఘటన వెనుక డ్రగ్స్ ప్రభావం
## సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు

**తిరుపతి, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : ఏడేళ్ల పసిపాపపై అత్యాచారం జరిపి, దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితుడు డ్రగ్స్ స్వీకరించి ఉన్నారన్న వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న డ్రగ్ ప్రభావం గురించి ప్రజలు ఆందోళనతో ఉన్నారని, స్కూళ్లు, కళా శాలల వద్ద డ్రగ్స్ అమ్మకాలు పెరిగాయని వివరిం చారు. 7 ఏళ్ల పసిపాపను సైతం కన్ను మిన్ను కాన కుండా అత్యాచారానికి పాల్పడడం వెనుక గంజాయి ప్రభావం ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కారణంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు సంఖ్య పెరి గిందని ఆరోపించారు. డ్రగ్స్ మాఫియా తీవ్రతను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేయాలని మాదక ద్రవ్యాల తీవ్రతను గమనించి నిర్దిష్ట సూచనలు చేయడం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునని అన్నారు. తాజాగా అనకాపల్లి పట్టణంలో 1000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది అన్నారు.

విశాఖ జైలులో మాదకద్రవ్యాల నింది తులతో జైలు సామర్థ్యాన్ని మించి నిండిపోయిందని స్వయంగా జైలు సూపరిండెంట్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. టన్నుల కొద్ది గంజాయి నిల్వలు దొరుకుపోతున్నాయి అంటే రాష్ట్రంలో నేరస్తుల ప్రభావం ఎలా ఉందో అర్థమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## షర్మిల యాత్రను జయప్రదం చేయండి



**కొమరాడ, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రాష్ట్రంలో చేపడుతున్న ఉపాధిహామీ పరి రక్షణ యాత్రను జయప్రదం చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం డిసిసి జిల్లా అధ్యక్షులు వి.దాలినాయుడు, లీగల్ సెల్ అధ్యక్షులు కోలా కిరణ్‌కుమార్, ఒబిసి చైర్మన్ సిరిసుపల్లి సాయి శ్రీనివాస్, యువజన అధ్యక్షులు మర్రాపు తిరుపతి, గొర్లి ధనుంజయ తదితరులు మండలంలోని అంకుళ్లవలసలో ఎంజి నరేగా బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో కాంగ్రెస్ తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తొలగించిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే పనిలో భాగంగా మహాత్మా గాంధీ పేరును తొలగిం చారన్నారు. 90 శాతం నిధులు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు తగ్గించిం దన్నారు. 40శాతం నిధుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై వేసిం దన్నారు. దీనివల్ల వేతన దారులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో 64 వేల పనులను రద్దు చేసినట్లు తెలిసిందన్నారు. ఇప్పటికే జిల్లాలో పనులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉపాధి శాఖ ఉందన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ పేదలకు ఉపాధి పనులు కరు వయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి పనులు రక్షించు కునేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని, దీని కోసం అంతా ఒకే తాటిపైకి రావా లని పలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర చేపడు తున్నారన్నారు. త్వరలో ఈ యాత్ర జిల్లాకు రానుందన్నారు. ఆ యాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ముద్దు... జి రామ్ జి వద్దని నినాదాలు చేశారు.

## తగ్గని చలి తీవ్రత

### అరకులోయలో 8.3 డిగ్రీలు



**పాడేరు, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** :మన్యంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతున్నది. మంగళవారం ఉదయం కూడా పొగమంచు దట్టంగా కమ్మేసింది. పాడేరులో తెల్లవారుజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు దట్టంగానే పొగమంచు కురిసింది. దీంతో వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాయి. మంగళవారం అరకులోయలో 8.3, ముంచంగి పుట్టులో 10.2, చింతపల్లిలో 10.8, పెదబయలులో 11.0, జి.మాడుగులలో 12.5, కొయ్యూరులో 14.5, అనంతగిరిలో 16.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## హైవేపై ప్రయాణమంటే హడల్



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : జాతీయ రహదారి 516- ఈపై ప్రయాణమంటే వాహనచోదకులు హడలి పోతున్నారు. ముఖ్యంగా మండలంలోని అంత్రిగుడ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పర్యాటకులకు ఈ మార్గంపై అవగాహన లేకపోవడంతో వేగంగా వస్తూ ప్రమా దాలకు గురవుతున్నారు. పర్యాటకులు అరకులోయలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించిన తరువాత చాపరాయి జలవిహారికి వస్తుంటారు. దీంతో జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. మండలంలోని అంత్రిగుడ వద్ద ప్రమాదకర మలుపు ఉండడంతో ఈ మార్గంపై అవగాహన లేని పర్యాటకులు వేగంగా వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. గత నెల 24న రెండు ద్విచక్ర వాహనాలు ఈ మలుపు వద్ద ఢీకొనడంతో ఒక యువకుడు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నెల 13న రెండు ద్విచక్ర వాహనాలు ఈ మలుపు వద్ద ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గతంలో ఇదే మలుపు వద్ద 11 ప్రమాదాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి మలుపు వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పర్యాటకులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికుల జీతాలు విడుదల

**గజపతినగరం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : గత మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న పురిటిపెంట గ్రామపంచాయతీ కార్మికుల పోరాటం ఫలించింది. కార్మికులు ప్రకటించిన ధర్నా పిలుపుతో పంచాయతీ యంత్రాంగంలో కదలిక వచ్చింది. తక్షణమే స్పందించిన అధికారులు జీతాల చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయడంతో కార్మికులు తమ నిరసనను విరమించారు. జీతాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినప్పటికీ, కేవలం హామీలతోనే కాలయాపన చేస్తూ వచ్చారు. దీంతో విసుగు చెందిన కార్మికులంతా ఏకమై, మంగళవారం ధర్నా నిర్వహించి, త్వరలోనే సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. కార్మికుల ఆందోళన తీవ్రతను గమనించిన పంచాయతీ కార్యదర్శి జగదీష్, సర్పంచ్ విజయలక్ష్మి అత్యవసరంగా చర్చలు జరిపారు.

## వెంకటాపురంలో ఎంపిడిఒ పర్యటన



**పద్మనాభం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : మండలంలోని వెంకటాపురం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రూపేష్ మంగళవారం పర్యటించారు. వెంకటాపురం గ్రామ పంచాయతీలో డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నట్లు ఆయన పరిశీలించారు. కొంతమంది గ్రామస్తులు తమ ఇంటి వినియోగ నీటిని నేరుగా రోడ్డు మీదకు వదులుతున్నట్లు గుర్తించారు. ఇలాంటి చర్యల వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే ఈ విధానాన్ని మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని సంబంధిత వ్యక్తులకు హెచ్చరికలు జారీ చేశారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించి, రోడ్లపై నిలిచిన నీటిని క్లియర్ చేయాలని వెంకటాపురం గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న గ్రీన్ అంబాసిడర్ పోస్టును భర్తీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## 'పకడ్బందీగా టెన్త్ పరీక్షలకు చర్యలు'



**బొబ్బిలి, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** :వచ్చేనెల 15 నుంచి పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు చర్యలు చేపడుతున్నామని తహసీల్దారు మలపురెడ్డి శ్రీను అన్నారు. మంగళవారం పట్టణం, మండలం లోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన నేతృత్వంలో అధికారుల బృందం పరిశీలిం చింది. ఈ సందర్భంగా తహసీల్దారు విద్యా ర్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పరీక్షల నిర్వహ ణాధికారులకు సూచనలిచ్చారు. అనం తరం ఆయన మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులకు సరైన గాలి, వెలు తురు ఉండేలా చూడా లన్నారు. తాగునీరు, వైద్య సదుపాయం అందు బా టులో ఉంచాలన్నారు.

విద్యుత్ సరఫరాకు అంత రాయం కలగకుండా జన రేటర్ సదుపాయం కల్పించాలన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యా ర్థులు ఎటువంటి మానసిక ఒత్తిడి గురికాకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో-2 గొట్టాపు వాసు, ఏఎస్ఐ సన్యాసి రావు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 16నుంచి పట్టాలెక్కనున్న
## తిరుపతి-పూరి సరికొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు



**తిరుపతి, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** :వచ్చేనెల 16నుంచి తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు సరికొత్తగా(ఎరుపురంగు) పట్టాలెక్క నున్నాయి. తమిళనాడు పెరంబదూర్‌లో తయారైన ఓ రైలు సోమవారం సాయంత్రం తిరుపతి నుంచి రేణిగుంట మీదుగా నూతన కాంతులతో కళకళలాడుతున్న గ్రీన్ ఇంజన్, ఎరుపురంగులో ఉన్న 20 బోగీలతో దూసు కెళ్లింది. అందులో పైలట్లు, వెనుక సిగ్నల్‌మెన్ తప్ప ప్రయాణి కులె వ్వరులేరు. ఖాళీగా దూసుకెళ్తుండడం చూపురులను ఆకట్టు కుంది. ప్రయోగాత్మకంగా కొన్ని కిలోమీటర్లు నడపడంతో పాటు ఎక్కడి నుంచి ప్రవేశ పెట్టాలో ఆ ప్రాంతానికి ముందు గానే చేర్చే క్రమంలో ఆ రైలు పరుగులు పెట్టిం దని అధికారులు తెలిపారు. 17480 నెంబర్‌తో ప్రతినిత్యం ఉదయం 11.05గంటలకు తిరుపతి నుంచి పూరికి బయల్దేరుతుంది. అలాగే రాత్రి 17479 నెంబర్‌తో రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుకొని ఆగుతుంది. ఇలా మొత్తం నాలుగు రైళ్లు నడుస్తూ ప్రతిరోజు నిర్దేశిత సమయానికి రాకపోకలు సాగిస్తాయి.

## 10 నుంచి బిల్లుల ఫ్రీజింగ్

**చిత్తూరు, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** :రాబడి, ఆదాయం తగ్గుముఖం పట్టడంతో జిల్లా ఖజానాశాఖ బిల్లుల స్వీకరణ, పాసింగ్ ఆర్డర్, చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర ఖజానా కార్యాలయ ఉత్తర్వుల మేరకు ఈ నెల 10వ తేదీ వరకు అందిన బిల్లులు మాత్రం ఓకే చేసింది. మిగిలిన వాటిలో కొన్ని ఖాతాల హెడ్‌లను ఫ్రీజింగ్‌లో ఉంచింది. అత్యవసర బిల్లుల మినహా మిగిలిన వాటి స్వీకరణతో పాటు చెల్లింపులపై ఆంక్షలు పెట్టింది. జిల్లా వ్యాప్తంగా 65 శాఖలు పనిచేస్తున్నాయి. వీటికి ప్రభుత్వం 2025-26 వార్షికానికి కేటాయించిన బడ్జెట్ ద్వారా ఇంతవరకు జరిపిన చెల్లింపులు బేరీజు వేసుకుని మార్చి 31వ తేదివరకు ఏరోజుకారోజు జరిగే చెల్లింపుల విషయంలో జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన రశీదులకు సంబంధించి జరిగిన ఖర్చులను నియంత్రించడానికి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కసరత్తును క్రమబద్ధంగా తయారుచేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు చెందిన బిల్లులు చెల్లించే విషయానికి వచ్చేసరికి ఆర్థిక లోటును ప్రభు త్వం తెరపైకి తెచ్చిందని పలు ఉద్యోగసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఉద్యో గులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు, ఆర్థిక అవసరాలకోసం పెట్టు కున్న బిల్లుల స్వీక రణకు గడువు విధించడంతో ఆ వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రభుత్వ లావాదేవీ లన్నీ ఆన్‌లైన్ విధానం ద్వారా చేపడుతున్నారు. ప్రతినెలా షెడ్యూలు మేర అన్ని శాఖల బిల్లులు హుజూర్ ఖజానా కార్యాలయం నుంచి విడుదలవుతాయి. సబ్ ట్రెజరీలో బిల్లులన్నీ మంజూరవు తుంటాయి. ఈ నెల 10 నుంచి స్వీకరణ, చెల్లింపులు ఆంక్షలకు గురయ్యాయి. వీటిలో ఉద్యోగుల సరెండర్ లీవ్ బిల్లులు, టీఏ, కార్యాలయ నిర్వహణ, టెలిఫోన్, సర్వీస్ పోస్టేజ్, స్టేషనరీ బిల్లులూ ఉన్నాయి. ఈనెల 10వ తేది తర్వాత అందిన విద్యుత్ బిల్లులు, సప్లిమెంటరీ బిల్లులు, ఆర్జిత బిల్లుల స్వీకరణకు ఫ్రీజింగ్ ఎదురైంది.


ప్రకృతి వైపరీత్యాలు, కోర్టు, చట్టపరమైన విషయాలకు సంబంధించిన చెల్లింపులకు ఫ్రీజింగ్ నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం మెమో జారీచేసింది. గౌరవవేతనం, కార్పొరేషన్ల జీతాల బిల్లులు, ఐటీ, జీఎస్టీ, ఏపీఎస్డీసీ మొదలైన చట్టబద్ధమైన బిల్లులు, ఎఫ్‌సీ గ్రాంట్లు, నాబార్డు, ఖనిజ అభివృద్ధి నిధి వంటి స్థానిక సంస్థల సొంత నిధులకు సంబంధించిన బిల్లులకు ఫ్రీజింగ్ నుంచి మినహాయింపునిచ్చింది.

## పోస్టాఫీసు పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**ఆనందపురం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్)** : కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విశాఖ నార్త్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ (ఐపిఒ) జి.జగదీశ్వరరావు కోరారు. మంగళ వారం రెడ్డిపల్లి సబ్ పోస్టాఫీస్ పరిధిలోని కుశు లువాడ, శిర్లపాలెం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి గ్రామీణ ప్రజలకు పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లల భవిష్యత్‌కు అత్యుత్తమమైన పథకమని, దీనిపై 8.2 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా 60 ఏళ్లు పైబడిన వారికి 8.2 శాతం వడ్డీతో త్రైమాసిక ఆదాయం అందుతుందని చెప్పారు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7 శాతం వడ్డీతో ఐదేళ్లకు సురక్షితమైన పెట్టుబడి లభిస్తుందని, కిసాన్ వికాస్ పత్రలో పెట్టిన డబ్బు సుమారు 115 నెలల్లో రెట్టింపు అవుతుందని వివరించారు. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ ద్వారా 7.4 శాతం వడ్డీతో నెలవారీ స్థిర ఆదా యం పొందవచ్చని, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో 7.1 శాతం వడ్డీతో దీర్ఘకాలిక పన్ను రహిత పొదుపు సాధ్యమవు తుందని తెలిపారు. రికరింగ్ డిపాజిట్‌పై 6.7 శాతం వడ్డీతో నెలసరి పొదుపు, టైమ్ డిపాజిట్ పథకాలపై ఒకటి నుంచి ఐదేళ్ల కాలానికి 6.9 నుంచి 7.5 శాతం వరకు వడ్డీ లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుశులువాడ, శిర్లపాలెం, గొట్టిపల్లి బిపిఎంలు కె.ప్రసన్న, టి.అచ్చితరావు, ఎస్‌వైఇడి, నూర్జహాన్, ఎబిపిఎం డబ్బీరు శ్రీనివాసరావు, రెడ్డిపల్లి సబ్ పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృత్యుంజయ్ మనసు మారితే మంచిదే



కేవలం ఒక్క రోజు గ్యాప్ లో శ్రీవిష్ణు రెండు సినిమాలు రిలీజ్ కానుండటం గురించి అభిమానుల కంటే ఎక్కువగా డిస్ట్రిబ్యూషన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలే జనాలు థియేటర్లకు పెద్దగా రావడం లేదు. పిల్లలు, యువత పరీక్షల మూడ్ లో ఉన్నారు. అలాంటప్పుడు ఒకే హీరో నుంచి డబుల్ డోస్ వస్తే దాన్ని బాక్సాఫీస్ ఏ మేరకు అంగీకరిస్తుందనేది పెద్ద సవాల్. విష్ణు విన్యాసం, మృత్యుంజయ్ రెండూ నువ్వా నేనా అనేలా ఢీ కొట్టేందుకు రెడీ కావడం ఊహించని ట్విస్టు. అయితే ఫ్యాన్స్ రిలీఫ్ అయ్యేలా ఒక కీలక పరిణామం చోటు చేసుకోవచ్చని అంటున్నారు. దాని ప్రకారం మృత్యుంజయ్ ఈ క్లాష్ నుంచి తప్పుకుని మార్చి 6కి వెళ్లడం దాదాపు ఖాయమని ఫిలిం నగర్ టాక్. ముందుగా ఒప్పందం జరిగినప్పటికీ ఓటిటి సంస్థతో మాట్లాడుకుని ఈ మేరకు నిర్ణయం మార్చుకున్నారని వినికిడి. దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ ఇవాళ జరిగే విష్ణు విన్యాసం ట్రైలర్ లాంచ్ లో ఉండొచ్చని అంటున్నారు. ఒకవేళ నిజమే అయితే శ్రీవిష్ణుకి పెద్ద ఊరట దక్కినట్టే. ఎందుకంటే కేవలం పది రోజుల వ్యవధిలో రెండు సినిమాలకు ప్రమోషన్లు చేయడం చాలా కష్టం. పైగా ఒకదాని కోసం ప్రచారం చేస్తే ఇంకోదాని గురించి అడిగే ప్రమాదమున్న నేపథ్యంలో ఇలా సేఫ్ గేమ్ ఆడటం అందరికీ మంచిది. వేర్వేరు జానర్లు అయినప్పటికీ విష్ణు విన్యాసం, మృత్యుంజయ్ మీద కంటెంట్ పరంగా మంచి అంచనాలు ఉన్నాయి. ఒకటి ఎంటర్ టైనర్ కాగా మరొకటి క్రైమ్ థ్రిల్లర్. శ్రీవిష్ణు ఫుల్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. గత ఏడాది సింగిల్ రూపంలో డీసెంట్ సక్సెస్ అందుకున్నాక మరో పెద్ద బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న టైంలో ఇలా జరగడం శ్రీవిష్ణుకి తొలుత ఖంగారు కలిగించింది. ఏం చేయలేని నిస్సహాయతలో ఈ మాత్రం మార్పు జరగడం శుభ పరిణామం. అఫీషియల్ అయ్యాక మరింత క్లారిటీ వస్తుంది కాబట్టి అప్పటిదాకా వెయిట్ చేయాలి. వచ్చే వారం ఫిబ్రవరి 27 విష్ణు విన్యాసం, మార్చి 6 మృత్యుంజయ్ దాదాపు ఫిక్సైనట్టేనని టాక్.

## చేదుగా ఉన్నా నిజం చెప్పిన దిల్ రాజు



ఒకప్పుడు నిర్మాతలకు విపరీతమైన గౌరవం ఉండేది. పరిశ్రమను పోషించేది వాళ్లే కాబట్టి హీరో హీరోయిన్ దగ్గర నుంచి సాంకేతిక నిపుణులు, లైట్ బాయ్స్ వరకు ప్రతి ఒక్కరు వాళ్ళను దేవుళ్ళుగా భావించేవారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ ఓ సందర్భాల్లో కింద కూర్చుంటే, కొందరు ప్రొడ్యూసర్లు వాళ్ళ ముందే కుర్చీల్లో ఉన్నా ఏమి అనుకోకుండా పరస్పరం సంస్కారం చూపించిన గొప్ప రోజులు ఒకప్పుడు ఉండేవి. కానీ ఇప్పుడు అలా లేదు. స్టార్లు, డైరెక్టర్లకు భయపడే రోజులు వచ్చాయి. వందల కోట్లు పెడుతున్నా, ఎంత అగ్ర నిర్మాత అయినా సరే వీళ్ళ మాటను జవదాటే పరిస్థితి ఇప్పుడు లేదు. ఇప్పుడీ ప్రస్తావనకు కారణముంది. ఇటీవలే ప్రముఖ సీనియర్ నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు కూర్గ్ లో నిర్మించిన రిసార్ట్, స్పాలను ప్రారంభించేందుకు తెలుగు తమిళ ఇండస్ట్రీలకు చెందిన సెలబ్రిటీలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వాళ్లలో సూపర్ స్టార్ రజనీకాంత్ ఉన్నారు. ఇందులో పాల్గొన్న దిల్ రాజు కొన్ని చేదు నిజాలు చెప్పారు. ఒకప్పుడు నిర్మాతలు అందరినీ శాసించే వారని, కానీ ఇప్పుడు డబ్బులు తీసుకున్న వాళ్లే ఇచ్చిన వాళ్ళను శాసించే స్టేజికి వచ్చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దిల్ హిందీ రీమేక్ హక్కులను ఉచితంగా ఇవ్వాలనుకున్న ఉదంతాన్ని గుర్తు చేసుకున్నారు. సింపుల్ గా చెప్పినా ఆయన మాటల్లో నిగూడార్థం ఉంది. ప్యాన్ ఇండియా మార్కెట్ లో నిర్మాతలు నలిగిపోతున్నారు. కోట్లకు కోట్లు మంచి నీళ్ళలా ఖర్చువుతున్నా అనుకున్న టైంకి సినిమాలు రిలీజ్ చేయలేక, వాటి మీద వడ్డీలు కట్టలేక, వాయిదాలు, కోర్టు కేసులంటూ మాములు నరకం చూడటం లేదు. ఇంత భరించినా సినిమా ఏ మాత్రం అటుఇటు అయినా మళ్ళీ పెట్టుబడి పుట్టలేని పరిస్థితుల్లో ఉన్న వాళ్ళు ఎందరో. చెప్పుకుంటూ పోతే కొన్ని వందల ఉదాహరణలు కనిపిస్తాయి. దిల్ రాజు అన్నట్టు ఒకప్పటి రోజులు మళ్ళీ వస్తే ఎంత బాగుంటుందో. వినడానికి సొంపుగా ఉన్నా ఇప్పుడప్పుడే ఇవన్నీ మారేది కాదు కానీ, హీరోలు, దర్శకుల ఆలోచనా ధోరణి ఎంతో కొంత ఛేంజ్ వస్తే మంచిదే.




## ‘ఫంకీ’తో లాభపడ్డ ఒకే వ్యక్తి



వేలంటైన్స్ డే వీకెండ్లో మంచి అంచనాల మధ్య విడుదలైన చిత్రం.. ఫంకీ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న విశ్వక్సేన్‌ను హీరోగా పెట్టి ‘జాతిరత్నాలు’ దర్శకుడు అనుదీప్ కేవీ రూపొందించిన చిత్రమిది. టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్నిప్రొడ్యూస్ చేశాడు. కానీ ఈ మూవీ అంచనాలను అందుకోలేకపోయింది. రివ్యూలు మరీ దారుణంగా వచ్చాయి. టాక్ కూడా ఏమంత బాగా లేదు. వీకెండ్లోనే నిలబడలేకపోయిన ‘ఫంకీ’.. సోమవారం నుండి క్రాష్ అయిపోయింది. మినిమం ఆక్యుపెన్సీలు కరవైన పరిస్థితి. ఈ మూవీ అత్యధికంగా డ్యామేజ్ చేసింది దర్శకుడు అనుదీప్‌కే. ‘జాతిరత్నాలు’ తర్వాత ‘ప్రిన్స్’తో అంచనాలను అందుకోలేకపోయిన అనుదీప్.. ‘ఫంకీ’తో పుంజుకుంటాడనుకున్నారు. కానీ ‘ప్రిన్స్’ మూవీనే నయం అనే టాక్ వచ్చింది. అనుదీప్ ఒక జోన్లో ఉండిపోయాడని.. దాన్ని మించి సినిమాలు తీయలేడనే అభిప్రాయం బలపడిపోయింది. ఇక్కడి నుంచి కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడం సవాలే. ఇక ఆల్రెడీ హ్యాట్రిక్ ఫ్లాపులు ఎదుర్కొన్న విశ్వక్ సేన్ కు కూడా ‘ఫంకీ’ రిజల్ట్ పెద్ద ఎదురుదెబ్బే. కొంత కాలంగా సక్సెస్ రేట్ బాగా పడిపోయి ఇబ్బందిపడుతున్న నాగవంశీకి కూడా ఇది షాకే. ‘అనగనగా ఒక రోజు’ విజయానందాన్ని ‘ఫంకీ’ ఆవిరి చేసింది. ఐతే మిగతా అందరికీ మైనస్సే అయినా.. హీరోయిన్ కాయదు లోహర్‌కు మాత్రం ‘ఫంకీ’ ప్లస్ అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. సినిమా ఆడకపోయినా.. ‘ఫంకీ’తో జనాల దృష్టిలో పడింది. సినిమాకు ఆమె అందం, అభినయం ఆకర్షణగా నిలిచాయి. ప్రతి సన్నివేశంలోనూ హుషారుగా కనిపిస్తూ, నటిస్తూ ఆమె ఆకట్టుకుంది.

## రామ్ ఫలితమే సంతోష్ శోభన్ చూస్తాడా






గత ఏడాది సెప్టెంబర్ లో ఆంధ్రకింగ్ తాలూకా రిలీజైనప్పుడు పాజిటివ్ రివ్యూలు వెల్లువెత్తాయి. మౌత్ టాక్ కూడా బాగానే ఉంది. అందరు హీరోల అభిమానులు చాలా మంది అందులో కంటెంట్ కి పర్సనల్ గా కనెక్ట్ అయిపోయి దర్శకుడు మహేష్ బాబు, హీరో రామ్ మీద ప్రశంసలు గుప్పించారు. తీరా చూస్తే బాక్సాఫీస్ వద్ద రివర్స్ ఫలితం వచ్చింది. బొమ్మ ఆడలేదు. కనీసం యావరేజ్ అవుతుందనుకుంటే కలెక్షన్లు సారీ చెప్పేశాయి. దీంతో రామ్ నిరాశ చెందాడు. ఆన్ లైన్ పొగడ్తలకు, గ్రౌండ్ రియాలిటీకి చాలా తేడా ఉందని ఇండస్ట్రీ జనాలకు అర్థమయ్యింది. అయినా సరే ఇప్పటికీ ఆంధ్రకింగ్ తాలూకా డీసెంట్ మూవీగానే నిలుస్తుంది. తాజాకా కపుల్ ఫ్రెండ్లి చూస్తుంటే రామ్ చవిచూసిన అనుభవమే సంతోష్ శోభన్ కు దక్కుతుందానే అనుమానం కలుగుతుంది. ఎందుకంటే ప్రీమియర్ల దగ్గరి నుంచే ఈ సినిమాకు సానుకూల స్పందన ఉంది. ఎమోషనల్ డ్రామాని బాగా చూపించారంటూ మూవీ లవర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రమోషన్ల కోసం సంతోష్ శోభన్, మానస వారణాసి కంటిన్యూగా ట్రిప్పులు కొడుతూనే ఉన్నారు. కానీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా మేజిక్ జరగడం లేదు. నగరాల్లో మల్టీప్లెక్సులు మినహాయించి బిసి సెంటర్లలో రెస్పాన్స్ అటుఇటుగానే ఉంది. టైటిల్ తో పాటు కంటెంట్ మరీ ఎక్కువ ఎమోషనల్ గా ఉండటం ఫ్యామిలీస్, మాస్ ని దూరం పెట్టినట్టు ఉంది. దీన్ని బట్టి ఒకటి అర్థం చేసుకోవాలి. మంచి సినిమా తీసినంత మాత్రాన భారీ డబ్బులు వచేస్తాయన్న గ్యారెంటీ లేదు. ఏ అంచనాలు లేకుండా లిటిల్ హార్ట్స్ ముప్పై కోట్లు లాగేసింది. రాజు వెడ్స్ రాంబాయి మొత్తం పెట్టుబడి ఒక్క నైజామ్ నుంచే వెనక్కు వచ్చింది.



# బిజినెస్ న్యూస్



## భారత ఏఐ ప్రయాణంలో మేం కూడా..: గూగుల్ సీఈఓ



భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోందని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఏఐ వినియోగంతో మరికొన్నేళ్లలో భారత్ మరింత ముందుకువెళ్తుందని తాను నమ్ముతున్నానని.. అందువల్లే ఆ దేశంతో భాగస్వామిగా ఉండాలనే స్పష్టమైన ఆశయంతో ఉన్నామన్నారు. ఏఐ సమిట్‌పై కాలిఫోర్నియా నుంచి జాతీయ మీడియాతో వర్చువల్‌గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఈ మార్పు సాధ్యం కావడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థిరమైన పెట్టుబడులు, డేటాసెంటర్‌ల ఏర్పాటు, స్థానిక భాగస్వాములతో కలిసి పరిశోధనలు నిర్వహించడం, దేశంలోని ప్రతిభావంతులైన యువతకు దేశ, విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు సృష్టంచడం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ను స్థాపించడానికి గూగుల్ రిలయన్స్ జియో తో కలిసి పనిచేస్తోందని పిచాయ్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా రాజస్థాన్‌లో 150 మెగావాట్ల పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేసే ప్రాజెక్ట్‌లను ఏర్పాటుచేస్తోందన్నారు. భారత్‌లో గూగుల్ డేటా సెంటర్‌ను విస్తరించడానికి అదానీ, క్లీన్‌మాక్స్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. భారత వినియోగదారుల కోసం మౌలిక సదుపాయాలే కాకుండా ఘా×-ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి గూగుల్ పనిచేస్తోందన్నారు. దిల్లీలో జరుగుతోన్న అంతర్జాతీయ ఏఐ సదస్సులో పాల్గొనడానికి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నేడు భారత్‌కు చేరుకున్నారు. ఏఐ సదస్సు కోసం భారత్‌కు తిరిగిరావడం సంతోషంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఆయన సమిట్‌లో పాల్గొని ప్రసంగించనున్నారు.

## చాకు విక్రయాలు..

### బ్లింకిట్‌పై కేసు నమోదు




క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ పై దిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో ఫోల్డింగ్ పాకెట్ చాకుల (దీబ్‌శీఅ ఖఅఱఙవం)ను విక్రయించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల దేశరాజధానిలో జరిగిన రెండు వేర్వేరు హత్య కేసుల్లో నిందితులు ఉపయోగించిన కత్తులను బ్లింకిట్ నుంచి కొనుగోలు చేసినట్లు తేలడంతో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, 7.62 సెం.మీ పొడవు, 1.72 సెం.మీ వెడల్పు గల బ్లేడ్లు ఉన్న ఫోల్డింగ్ పాకెట్ చాకులను మాత్రమే ఆన్‌లైన్‌లో విక్రయించాలి. కాగా నిందితులు వినియోగించిన చాకులు 8సెం.మీ పొడవు, 2.5సెం.మీ వెడల్పుతో ఉన్నాయి. దీంతో ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా వీటిని విక్రయిస్తున్నందుకు ఆయుధ చట్ట ఉల్లంఘన కింద పోలీసులు బ్లింకిట్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం దిల్లీలోని అన్ని బ్లింకిట్ స్టోర్లపై దాడి చేసి..55కి పైగా చాకులను స్వాధీనం చేసుకున్నారు. ఇదీ చదవండి: యూట్యూబ్ డౌన్.. లక్షలాది మంది యూజర్ల ఫిర్యాదు

## వన్‌టైమ్ స్క్రీన్ రీప్లేస్‌మెంట్‌తో ఇన్ఫినిక్స్ నుంచి కొత్త ఫోన్



చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ ఇన్ఫినిక్స్ దేశీయ మార్కెట్‌లోకి కొత్త ఫోన్ విడుదల చేసింది. నోట్ ఎడ్జ్ 5జీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. 1.5ని డిస్‌ప్లే, 6,500పొాష్ర, 45ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తోంది. దేశీయ మార్కెట్‌లోకి ఈ ఏడాది ఇన్ఫినిక్స్ నుంచి వస్తున్న తొలి ఫోన్ ఇదే కావడం గమనార్హం. లాంచ్ ఆఫర్‌లో భాగంగా 12 నెలల సాధారణ వారెంటీతో పాటు 12 నెలల ఎక్స్‌టెండెడ్ వారెంటీ సదుపాయాన్ని కంపెనీ కల్పిస్తోంది. వన్‌టైమ్ స్క్రీన్ రీప్లేస్‌మెంట్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది.

ఫోన్ ధర ఎంతంటే..

ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీం128 జీబీ వేరియంట్ ధర రూ.21,999గా నిర్ణయించారు. 8జీబీం128జీబీ వేరియంట్ ధర రూ. 23,999, 8జీబీం256 జీబీ వేరియంట్ ధర రూ.25,999గా కంపెనీ పేర్కొంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ ఆఫర్లతో రూ.2000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. 12 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐని కూడా ఆఫర్ చేస్తున్నారు.

ఫోన్ ప్రత్యేకతలు

ఈ ఫోన్‌లో 6.78 అంగుళాలు, 1.5ఖ అమోలెడ్ 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే ఇచ్చారు. ఇది 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120ఎఓ రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 7ఐ గోరిల్లా గ్లాస్‌ను అమర్చారు. ఐపీ 65 రేటింగ్‌తో వస్తోంది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50 ఎంపీ సెకండరీ కెమెరా ఉన్నాయి. 13 ఎంపీ సెల్ఫీ కెమెరాను అమర్చారు. మీడియాటెక్ డైమెన్‌సిటీ 7100 ప్రాసెసర్‌ను అమర్చారు. ఫోన్ ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఎక్స్ఓఎస్ 16తో పనిచేస్తుంది. మూడేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, 5 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. ఈ ఫోన్ సిల్క్ ఫైబర్ ఫినిష్, స్టెల్లార్ బ్లూ, లూనర్ టైటానియం రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఇన్ఫినిక్స్ వెబ్‌సైట్, రిటైల్ స్టోర్లలో నేటి నుంచే విక్రయించనున్నారు.

## యూట్యూబ్ డౌన్.. లక్షలాది మంది యూజర్ల ఫిర్యాదు





ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో బుధవారం కొంతసేపు అంతరాయం నెలకొంది. వీడియోలు ప్లే కాకపోవడం, లాగిన్ అవకపోవడం వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో లక్షలాది మంది యూజర్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఫిర్యాదులు చేశారు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్య తలెత్తినట్లు డౌన్‌డిటెక్టర్ వెల్లడించింది. దాదాపు మూడు లక్షల మందికి పైగా యూట్యూబ్‌పై ఫిర్యాదులు చేసినట్లు తెలిపింది. ముఖ్యంగా యాప్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో పాటు వెబ్‌సైట్, యూట్యూబ్ టీవీ సేవల్లోనూ అంతరాయం నెలకొంది. దీనిపై యూట్యూబ్ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. “‘రికమెండేషన్ సిస్టమ్‌లో సమస్య వల్ల యూట్యూబ్ హోంపేజీ, యాప్, యూట్యూబ్ కిడ్స్, మ్యూజిక్‌లో వీడియోలు రావట్లేదు. లాగిన్ అవలేకపోతున్నామని కూడా కొందరు చెబుతున్నారు. ఇది విస్తృత సమస్య” అని యూట్యూబ్ వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించామని, ప్రస్తుతం అన్ని సేవలు యథావిధిగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది.

## ఆఖర్లో కొనుగోళ్లు.. మూడో రోజూ లాభాల్లో సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ముఖ్యంగా మెటల్, ప్రభుత్వరంగ బ్యాంక్ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగియగా.. నిఫ్టీ 25800 ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 83,553.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,450.96) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 83,163.62 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత మళ్లీ లాభాల బాట పట్టింది. చివరికి 283.29 పాయింట్ల లాభంతో 83,734.25 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.95 పాయింట్ల లాభంతో 25,819.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఎటర్నల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4922 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# నేను భారత్‌కి తిరిగి రాలేను విజయ్ మాల్యా



ముంబయి : నేను భారత్‌కి తిరిగి రాలేనని పరారీలో ఉన్న వ్యాపార వేత్త విజరు మాల్యా ముంబయి హైకోర్టుకు తెలిపారు. యుకెలోని కోర్టులు జారీ చేసిన చట్టపరమైన ఆదేశాలు తనను ఇంగ్లాండ్‌ను వదిలి వెళ్లడానికి నిషేధించాయి అని తన తరపు న్యాయవాది ద్వారా బంబే హైకోర్టుకు మాల్యా తెలియజేశారు. తనపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల వల్లే తాను భారత్‌కి తిరిగి రాలేనని చెప్పారు. మాల్యా భౌతికంగా కోర్టు ముందు హాజరుకాకపోయినా తన మీద నమోదైన రెండు పిటిషన్లను విడివిడిగా విచారించాలని తన తరపు సీనియర్ న్యాయవాది అమిత్ దేశారు కోర్టును కోరారు. కాగా, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం.. గతవారం విజరుమాల్యా పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ.. మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరపలేమని స్పష్టం చేసింది. అసలు మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా? లేదా? అని కోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలోనే మాల్యా తరపు న్యాయవాది హైకోర్టు ఎదుట తాను హాజకారని చెప్పారు. మాల్యా పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని దేశారు వాదించారు. మాల్యా బ్యాంకు రుణాలను ఎగవేసి.. దేశం విడిచి పారిపోయి 2016 మార్చి నుంచి యుకెలో ఉంటున్నారు.

# సానే తకైచీని తిరిగి ప్రధానిగా నియమించిన జపాన్ దిగువ సభ



టోక్యో : ఇటీవల ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన పదిరోజుల తర్వాత జపాన్ దిగువ సభ బుధవారం సానే తకైచీని ప్రధానమంత్రిగా తిరిగి నియమించింది. సానే తకైచి అక్టోబర్‌లో జపాన్ మొదటి మహిళా ప్రధానిగా ఆమె బాధ్యలు చేపట్టారు. మూడు నెలల అనంతరం వచ్చిన ఎన్నికల్లో భారీ విజయం సాధించారు. ఫిబ్రవరి 8న జపాన్ పార్లమెంట్ దిగువ సభకు జరిగిన ఎన్నికల్లో ప్రధాని సానే తకైచీ నేతృత్వంలోని పాలక సంప్రదాయవాద సంకీర్ణానికి మూడింట రెండువంతుల మెజారిటీ లభించింది. తమ భూభాగాలు మరియు జలాల భద్రతకు మద్దతుగా జపాన్ రక్షణ వ్యవస్థను పటిష్టం చేస్తామని, క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థకు బలోపేతం చేస్తామని ఆమె ప్రతిజ్ఞ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తి కోసం రాజ్యాంగాన్ని మార్చాలి : స్టాలిన్ డిమాండ్



చెన్నై : కేంద్రం అధికారాలన్నీ తన వద్దే ఉంచుకుని.. రాష్ట్రాలను ఏమాత్రం గౌర వించడంలేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలను స్వయంప్రతిపత్తి సంస్థలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ బుధవారం అసెంబ్లీలో డిమాండ్ చేశారు. 'ప్రతి నిధి కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాల్సిన పరిస్థితిలో మనం ఉన్నాము. వాళ్లు ఇచ్చే, మనం తీసుకునే స్థితిలో మనం ఎంతకాలం ఉండాలి? అని నేడు అసెంబ్లీలో ఆయన ప్రశ్నించారు. కేంద్ర- రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ నివేదికలోని మొదటి భాగాన్ని అసెంబ్లీలో నేడు ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తి అధికార ప్రభుత్వాలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. అన్ని రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఉండాలి. భూమి, ఆర్థిక అధికారాలపై హక్కులను పొందేందుకు మనం ఇంకా కష్టపడాలి అని అని స్టాలిన్ ప్రశ్నించారు.

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను కప్పిపుచ్చుతున్నారు !

## ట్రంప్‌పై హిల్లరీ క్లింటన్ ఆగ్రహం



బెర్లిన్ : జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఫైల్స్‌ను డోనాల్డ్ ట్రంప్ కప్పిపెడుతున్నారని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ విమర్శించారు. 'ముందు వాటిని బయటపెట్టండి. అవి నత్తనడక నడుస్తున్నాయి' అని బెర్లిన్‌లో ఆమె బీబీసీకి చెప్పారు. ప్రపంచ ఫోరం వార్షిక సమావేశానికి హాజరయ్యేందుకు హిల్లరీ బెర్లిన్ వచ్చారు. ఎప్‌స్టీన్‌కు చెందిన వేలాది ఫైల్స్‌ను అమెరికా న్యాయ శాఖ ఈ నెల ప్రారంభంలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కమిటీ ముందు హాజరు కావాల్సిందే నని హిల్లరీ స్పష్టం చేశారు. కమిటీ ముందు సాక్ష్యమివ్వాల్సిందిగా కాంగ్రెస్ కమిటీ క్లింటన్ దంపతులపై ఒత్తిడి తెచ్చింది. కమిటీ ఎదుట హాజరయ్యేందుకు వారు అంగీకరించారు. బిల్ క్లింటన్ ఈ నెల 27న, హిల్లరీ ఈ నెల 26న కమిటీ ముందు హాజరవుతారు. 1983లో అమెరికా మాజీ అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్ కాంగ్రెస్ కమిటీ ముందు హాజరయ్యారు. ఆ తర్వాత దేశ మాజీ అధ్యక్షుడు కమిటీ ముందుకు రావడం ఇదే మొదటిసారి. కమిటీ ఎదుట హాజరయ్యేందుకు తమకు అభ్యంతరం ఏమీ లేదని, అయితే అది బహిరంగంగా జరగాలని హిల్లరీ చెప్పారు.

కమిటీ దర్యాప్తు నిష్పాక్షికంగా జరపాలన్నదే తమ కోరిక అని, అందరినీ ఒకేలా చూడాలని ఆశిస్తున్నానని అన్నారు. 'మా వద్ద దాచేందుకు ఏమీ లేదు. ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేయాలని మేము పదే పదే అడుగుతున్నాం' అని తెలిపారు. ట్రంప్ నుంచి దృష్టి మళ్లించేందుకు తనను, తన భర్తను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. కాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో క్లింటన్ ప్రస్తావన వచ్చిన విషయం తెలిసిందే.

# ట్రంప్ యంత్రాంగానికి ఎదురుదెబ్బ



వాషింగ్టన్ : ట్రంప్ యంత్రాంగానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పాలస్తీనా గ్రాడ్యుయేట్ విద్యార్థి మొహ్సేన్ మహదావిపై ట్రంప్ యంత్రాంగం విధించిన బహిష్కరణను ఇమ్మిగ్రేషన్ జడ్జి నిలిపివేశారు. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధానికి వ్యతిరేకంగా మొహ్సేన్ కొలంబియా యూనివర్శిటీలో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. జడ్జి నినాఫ్రోస్ మంగళవారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాదులు సాక్ష్యంగా సమర్పించాలనుకున్న అధికారిక పత్రాన్ని నిర్ధారించడంలో విఫలమయ్యారని, విధానపరమైన తప్పు కారణంగా కేసును ముగించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఉత్తర్వుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేసుకోవచ్చు. క్యాంపస్‌ల్లో ఇజ్రాయిల్‌పై విమర్శలు వ్యక్తం చేసిన, పాలస్తీనాకు మద్దతు ప్రకటించిన కార్యకర్తలను బహిష్కరించేందుకు యత్నిస్తున్న ట్రంప్ యంత్రాంగానికి ఇది గట్టి ఎదురుదెబ్బ కానుంది. గత దశాబ్ద కాలంగా అమెరికాలో చట్టబద్ధమైన శాశ్వత నివాసిగా ఉన్న మొహ్సేన్ ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఒక శరణార్థి శిబిరంలో జన్మించారు. గత ఏప్రిల్‌లో పౌరసత్వ ఇంటర్వ్యూ సందర్భంగా ఇమ్మిగ్రేషన్ ఏజెంట్లు ఆయనను అరెస్ట్ చేశారు. రెండు వారాల అనంతరం ఫెడరల్ జడ్జి ఆయనను విడుదల చేశారు. ఆ తర్వాత నెలలో, ట్రంప్ యంత్రాంగం ఆయనను బహిష్కరించే యత్న ప్రారంభించింది. పౌరులు కాని వారి ఉనికి అమెరికా విదేశాంగ విధాన ప్రయోజనాలను దెబ్బతీసే అవకాశం ఉంటే దేశం నుండి బహిష్కరించవచ్చన్న విదేశాంగ కార్యదర్శి మార్కొ రూబియో వ్యాఖ్యను ఉటంకించారు. ఈ డాక్యుమెంట్ కాపీని ప్రభుత్వ న్యాయవాదులు ఇమ్మిగ్రేషన్ జడ్జీకి సమర్పించారు. అయితే ఫెడరల్ లా ప్రకారం ధ్రువీకరించడంలో విఫలమయ్యాయరని జడ్జి పేర్కొన్నారు. శాంతి మరియు న్యాయం కోసం గొంతెత్తే హక్కుని అణచివేయకుండా అడ్డుకోవడంలో ఈ నిర్ణయం గొప్ప ముందడుగు అనిమొహ్సేన్ పేర్కొన్నారు. తీర్పు వెల్లడించిన ఫెడరల్ జడ్జికి ధన్యవాదాలు తెలిపారు. తన అరెస్ట్ చట్టవిరుద్ధమని పేర్కొంటూ మెహ్సేన్ ఫెడరల్ డిస్ట్రిక్ కోర్టుని ఆశ్రయించారు. ఈ కేసు కొనసాగుతోందని ఆయన తరపున న్యాయవాది పేర్కొన్నారు. గత నెలలో, గాజాలో యుద్ధంపై పాఠశాల ప్రతిస్పందనను విమర్శిస్తూ టఫ్ట్స్ యూనివర్శిటీ గ్రాడ్యుయేట్ విద్యార్థిని రుమేసా ఒజ్టుర్క్ బహిష్కరణను ప్రత్యేక వలస విభాగం అడ్డుకుంది.

# వాణిజ్యం, టారిఫ్‌ల యుద్ధంలో విజేతలెవరూ వుండరు



## దావోస్ సమావేశంలో చైనా

దావోస్ : వాణిజ్యం, టారిఫ్‌ల యుద్ధంలో విజేతలంటూ ఎవరూ వుండరని చైనా పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో మరింత సహకారం, చర్చలు అవసరమని తెలిపింది. ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) వార్షిక సమావేశంలో చైనా ఉప ప్రధాని హె లైఫెంగ్‌మాట్లాడుతూ, ప్రపంచానికి చైనా తన ద్వారాలు బార్లా తెరుస్తుందని చెప్పారు. తమ మార్కెట్‌ను ముఖ్యంగా సేవా రంగాన్ని విస్తరింపచేయాలని భావిస్తున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పరస్పర సహకారం, చర్చలు మరింతగా జరగాల్సి వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక సార్వజనీకరణ సక్రమంగా లేనపుడు దేశాలు దాన్ని సంపూర్ణంగా తిరస్కరించలేవని, అలాగే తమకు తాముగా ఏకాకులు కావడానికి కూడా వెనక్కి మళ్ళలేవని ఆయన వ్యాఖ్యానించారు. చైనాలో జరుగుతున్న ఆర్థిక ప్రగతిని ఆయన వివరించారు. 2026లో తమ ఆర్థిక ఎజెండాలో దేశీయ డిమాండ్‌కు అత్యధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు చెప్పారు.

ఉత్పత్తి సామర్ధ్యాలను గణనీయంగా పెంచుకుంటూనే మరోపక్క వినిమయాన్ని పెంపొందించడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ చర్యలు, నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి యూరోపియన్ యూనియన్ చర్చలు



దావోస్ : భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి యూరోపియన్ యూనియన్ సిద్ధంగా ఉంది. కానీ ఈ ఒప్పందం పూర్తి చేయడానికి ఇంకా కొన్ని దశలు పెండింగ్‌లో ఉన్నాయని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అన్నారు. మంగళవారం దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్‌లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఆమె ఈ ఫోరమ్‌లో మాట్లాడతూ.. 'ఇంకా చేయాల్సిన పని ఉంది. కానీ మనం ఒక చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం చివరి దశలో ఉన్నాము. కొందరు దీన్ని అన్ని ఒప్పందాలకు తల్లి అని పిలుస్తారు. ఇది 2 బిలియన్ల ప్రజల మార్కెట్?ను సృష్టిస్తుంది. ఇది ప్రపంచ జిడిపిలో దాదాపు పావు వంతు ఉంటుంది' అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తృతం చేయడానికి, వైవిధ్య పరచడానికి యూరోపియన్ యూనియన్ దృష్టి సారించినట్లు తెలిపారు.

వచ్చే వారాంతంలో భారతదేశానికి వెళ్తానని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుపు తానని ఆమె ఈ సందర్భంగా చెప్పారు.

## ట్రంప్ బరితెగింపు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్? దుందుడుకు చర్యలు ఏ మాత్రం తగ్గడం లేదు. తాజాగా గ్రీన్ ల్యాండ్, కెనడాలను అమెరికాలో భాగంగా చూపి స్తున్న మ్యాప్‌ను ఆయన సోషల్= మీడియాలో పోస్టు చేయడం కలకలం రేపింది. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా విమర్శల వర్షం కురుస్తుండగానే గ్రీన్?ల్యాండ్?పై అమెరికా యుద్ధ సన్నాహాలు ప్రారంభిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. గ్రీన్?ల్యాండ్?లోని కీలక సైనిక స్థావరానికి యుద్ధ విమానాలను తరలించాలని అధ్యక్షుడు నిర్ణయించినట్లు ఉత్తర అమెరికా ఏరోస్పేష్? డిఫెన్స్ కమాండ్ తెలిపింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ ప్రపంచ వ్యాప్తంగా నెలకొంది. తొలుత మంగళవారం ఉదయం ఆయన తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో గ్రీన్‌ల్యాండ్, కెనడాలను అమెరికాలో భాగంగా చూపిస్తున్న మ్యాప్‌ను పోస్ట్ చేశారు. అధ్యక్ష భవనంలోని ఓవెల్‌హాలులో జరుగుతున్న ఒక సమావేశంలో ట్రంప్ ఈ మ్యాప్‌ను చూపుతున్నట్లు ఈ పోస్టులో ఉంది. 'అమెరికా కొత్త మ్యాప్'గా ఆయన దీనిని పేర్కొన్నారు. దీనిపై చర్చ జరుగుతుండగానే గ్రీన్‌ల్యాండ్‌లో అమెరికా జెండాను ఎగురవేస్తున్నట్లు మరో ఫోటోను ఆయన 'ట్రూత్‌లో పోస్ట్ చేశారు. జెండా ఎగురవేస్తున్న ట్రంప్ పక్కన అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, స్టేట్ సెక్రటరీ మార్కో రూబో ఈ ఫోటోలో ఉన్నారు. ఆ తరువాత కాసేపటికే గ్రీన్‌లాండ్‌లోనిపిటుఫిక్ స్పేస్ బేస్‌కు యుద్ధ విమానాలను తరలించాలని ట్రంప్ నిర్ణయించినట్లు ఉత్తర అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో రక్షణ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు వీటిని మోహరిస్తున్నట్లు చెప్పింది.

# 'గోల్డెన్ అవర్'లో స్పందన.. సైబర్ నేరగాళ్లకు చెక్




బెంగళూరు : రూ.2.16 కోట్లను జప్తు చేసి, సంబంధిత వ్యక్తులకు అందజేసినట్లు బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. గోల్డెన్ అవర్‌లో (మోసపోయిన గంటలోపు) ఫిర్యాదు చేస్తే, నిందితుల ఖాతాలోకి నగదు చేరేలోగా అడ్డుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానంలో ఇంత మొత్తంలో నగదును రికవరీ చేయడం దేశంలో ప్రథమమని మంగళవారం ఇక్కడ వెల్లడించారు.

**సీపీ వివరాల ప్రకారం..** బెంగళూరులోని గ్రూప్ ఫార్మా అనే కంపెనీ హైదరాబాద్‌లోని రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌తో లావాదేవీలను నిర్వహించేది. ఇది గమనించిన నైజీరియాకు చెందిన నిందితులు గతేడాది గ్రూప్ ఫార్మా పేరిట నకిలీ ఈ-మెయిల్ ఖాతా తెరిచి.. దాంతో రెడ్డీస్ ప్రతినిధులతో సంప్రదింపులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమం లోనే ఇటీవల వచ్చిన ఓ మెయిల్‌ను విశ్వసించిన రెడ్డీస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు రూ.2.16 కోట్లను నిందితులు సూచించిన ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత వెంటనే మోసపోయినట్లు గుర్తించి గ్రూప్ ఫార్మా సాయంతో బెంగళూరులోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు చేపట్టిన పోలీసులు నగదు జమైన ఖాతాలు గుజరాత్‌కు చెందినవని తెలుసుకొని, వాటిని జప్తు చేశారు. ఆ మొత్తాన్ని నిందితులు డ్రా చేసు కోకుండా అడ్డుకున్నారు.

అనంతరం మొత్తాన్ని తిరిగి రాబట్టి, చట్టపర ప్రక్రియలు పూర్తిచేసి రెడ్డీస్ ప్రతినిధులకు అందించినట్లు సీపీ తెలిపారు.

# సంచలన నిర్ణయం ప్రకటించిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం



తిరువనంతపురం : కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభు త్వం సంచలన నిర్ణయం ప్రక టించింది. ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న సుమారు 20,000మంది ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించనున్నట్లు బుధవారం ప్రకటించింది. రెండు వారాల్లోగా ప్రతిపాదనలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. క్రమబద్ధీకరణపై తుది తీర్పు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో విభిన్న ప్రతిభా వంతుల కోసం రిజర్వేషన్ల అమలు, ఉపాధ్యాయుల నియా మకాలను ఆమోదించడం సహా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న న్యాయ సంక్లిష్టతలను పరిష్కరించడంలో భాగంగా ఈచర్య తీసుకున్నట్లు తెలిపారు.

# 'సనాతన ధర్మంపై ఉదయనిధి విద్వేష ప్రసంగమే'



తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందేతాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు స్పందిస్తూ.. ఉదయనిధి ప్రసంగం విద్వేషపూరితంగానే ఉందని మండిపడింది.

ఉదయనిధి మాటలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించే వారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది.

# ఐక్యరాజ్యసమితిని రక్షించుకుంటాం : చైనా



బీజింగ్ : ఐక్యరాజ్యమితి, దానిలో అంతర్భాగంగా ఉన్న అంతర్జాతీయ వ్యవస్థను రక్షించుకుంటామని చైనా ప్రకటించింది. 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరాలంటూ ట్రంప్‌ఆహ్వానించిన మరుసటి రోజు చైనా ఈ వ్యాఖ్యలు చేసింది. విభేదాలను పరిష్కరించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'బోర్డ్? ఆఫ్ పీస్'లో చేరడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుండి ఆహ్వానం అందిందని చైనా మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. మార్పులతో సంబంధం లేకుండా చైనా ఐక్యరాజ్యసమితి ఆధారిత అంతర్జాతీయ ప్రపంచ క్రమానికి మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బుధవారం తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితి ఎలా మారినప్పటికీ, చైనా ఐక్యరాజ్యసమితి, దాని ప్రధాన కేంద్రంగా కలిగి ఉన్న అంతర్జాతీయ వ్యవస్థను సమర్థిస్తుంది. అంతర్జాతీయ సంబంధాలు ఐక్యరాజ్యసమతి చార్టర్ లక్ష్యాలు మరియు నిబంధనల ఆధారంగానే ఉంటాయని గువో జియాకున్? పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు







**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** విశాఖ పట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ -2026 (ఐఎఫ్ఆర్) పాల్గొన్న అనంతరం బుధవారం నేవల్ ఎయిర్ స్టేషన్ లో రాష్ట్ర గవర్నర్ జా. అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, జిల్లా ఇన్ ఛార్జ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, తూర్పు నావికాదళం కమాండర్, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# విద్యార్థులకు గీతం ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం




**సాగర్‌నగర్, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ద్వారా బయోటెక్నాలజీ విభాగం విద్యను అభ్యసిస్తున్న గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-6 వలంటీర్ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆనందపురం, గంభీరం, కల్లివానిపాలెం మండల పరిషత్ ప్రధాన పాఠశాలలో "ఆరోగ్యం మరియు పరిశుభ్రత అవగాహన"పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శరత్‌బాబు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొని పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజ సంక్షేమం, టెక్నాలజీ గురించి వివరిస్తూ వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహనతో పాటు డిజిటల్ టెక్నాలజిల గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు లక్ష్మోజి కొండాజీ, పాఠశాల ఉపాధ్యా యరాలు లోకిరెడ్డి అరుణ్‌కుమారి, ఎమ్‌పిటిసి సభ్యురాలు అప్పయ్యమ్మ గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లును అభినం దించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శరత్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యత వంటి అంశాలపై సహితం పాఠశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలి

## - డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి, సాటి వారికి సహాయం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. 32వ వార్డు పకోడీ సందు ప్రాంతంలో నవ వధువు అనూషకు బంగారు తాళిబొట్టు, పట్టుచీర, పసుపు కుంకుమలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల నుంచి కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వార్డు పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందు ఉంటూ వారికి తన పరిధి మేరకు సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేద విద్యార్థులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, గర్భిణీ స్త్రీలకు తన వంతు సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన, యాదగిరి శ్రీను, సిపిఐ బుజ్జి ,అప్పారావు , శ్రీదేవి, కోదండమ్మా, జానకీ, సీత,ఉమా, హేమ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 35 వ వార్డు పరిధిలో చరకన శివ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :** విశాఖ దక్షిణ యోజన 35 వ వార్డు పరిధిలో చరకన శివ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండుగ జాతర మహోత్సవాన్ని పురస్క రించుకొని భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్యులు ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు 35వ వార్డు ప్రెసిడెంట్ బుచ్చారామిరెడ్డి సెక్రటరీ బతి మంగరాజు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంటిపిల్లి వరలక్ష్మి మైనార్టీ ప్రెసిడెంట్ ఖాజావలి మరియు సీఎం రమణ పాల్గొనడం జరిగినది.

# రెండవ వార్డు వలందపేటలో కమ్యూనిటీ హాల్ స్లాబ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్.

**భీమునిపట్నం, ఫిబ్రవరి 18 (నేటి మనదేశమ్) :**రెండవ వార్డు వలందపేటలోప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం కేటాయించిన నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా, బుధవారం స్లాబ్ పనులను కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతతో, నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. శుభకార్యాలకు, సామాజిక కార్యక్రమాలకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.



# నేవల్ రిహార్సల్స్ దృశ్యమాలిక

































Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com